
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5
శ్రీ సత్యసాయి
సోమవారం 30 మార్చి 2025

# రాప్తాడు నియోజకవర్గంలో ఆగని అధికార పార్టీ దాడులు

- పాపిరెడ్డిపల్లిలో తెదేపా దాష్టకం
- లింగమయ్య పై విచక్షణారహితంగా దాడి
- చావు బతుకుల మధ్య కొట్టు మిట్టాడుతున్న లింగమయ్య.
- సవీరా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్న హాస్పిటల్ సిబ్బంది
- పరామర్శించిన తోపుదుర్తి ఆత్మరామిరెడ్డి.



రామగిరి, మార్చి 30 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి గ్రామంలో పరిటాల సమీప బంధువు ధర్మవరపు రాజన్న మనవడు ధర్మవరపు ఆదర్శ్ దాష్టీకం ప్రదర్శించాడు.

అదే గ్రామానికి చెందిన వైయస్సార్సీపీ కార్యకర్త కురుబ లింగమయ్య పై విచక్షణ రహితంగా కట్టెలతో దాడి చేసి తల పగలగొట్టారు. ప్రాణాపాయ స్థితికి చేరుకున్న కురుబ లింగమయ్యను హుటాహుటిన అనంతపురంలోని సవేరా ఆసుపత్రికి తరలించారు. బాధితుడు చావు బతుకుల మధ్య చికిత్స పొందుతున్నాడు. సమాచారం అందుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి ఆత్మరామిరెడ్డి హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని బాధితుడి ని పరామర్శించి బంధువులతో మాట్లాడారు. కేవలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చురుకుగా ఉంటున్నాడని జీర్ణించుకోలేని తెదేపా ధర్మవరపు ఆదర్శ్, మరి కొంత మంది ఈ దాడులకు పాల్పడుతున్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల అధికారం ఇచ్చింది దాడులు చేయడానికేనా...అని పలువురు ప్రశ్నిస్తున్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ప్రజల సంక్షేమాన్ని అభివృద్ధిని విస్మరించి బరితెగించి ప్రతిపక్షంపై కక్షపూరితంగా దాడులకు తెగబడుతుండడంతో రోజురోజుకు తెదేపా ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోతున్నారని పలువురు స్థానికులు బహిరంగంగా ఒకరికొకరు చర్చించుకుంటున్నారు. గ్రామాలలో రోజురోజుకు ప్రజలు ఆదరణ కోల్పోవడమే కాకుండా అధికార పార్టీ దాడులకు ప్రజలు బెంబేలెత్తుతున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు

# ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో ముగిసిన మంత్రి పయ్యావుల భేటీ



ఉరవకొండ, మార్చి30 (అనంత ప్రభ)

సీఎం ఆదేశాలతో ఉగాది పండుగ రోజున ఆర్థిక శాఖ అధికారులతో పయ్యావుల భేటీ.. బిల్లుల చెల్లింపులపై కసరత్తు.

బిల్లుల చెల్లింపుల్లో చిన్న కాంట్రాక్టర్లకు పెద్ద పీట.

రూ. 2 వేల కోట్ల మేర బిల్లుల చెల్లింపులు చేపట్టనున్న ఆర్థిక శాఖ.

సుమారు 17 వేల మందికి బిల్లులు చెల్లించనున్న ఏపీ ఆర్థిక శాఖ.

9 వేల మంది చిన్న కాంట్రాక్టర్లు, 8 వేల మంది నీరు-చెట్టు లబ్దిదారులకు బిల్లుల చెల్లింపులు.

దీర్ఘ కాలంగా పెండింగులో ఉన్న వివిధ బిల్లులకు మోక్షం.

సాధ్యమైనంత మేరకు ఫిఫో పద్దతిని పాటిస్తూ చెల్లింపులు జరపాలన్న మంత్రి పయ్యావుల.

మొత్తం విడుదల చేస్తున్న రూ. 2000 కోట్లల్లో 90 శాతం చిన్న కాంట్రాక్టర్లకు.. కేవలం 10 శాతం మాత్రమే పెద్ద కాంట్రాక్టర్లకు చెల్లింపులు జరపనున్న ఏపీ ప్రభుత్వం.

రూ. కోటి లోపు ఉన్న బిల్లులే ప్రాధాన్యంగా చెల్లింపుల ప్రక్రియ.

నీరు-చెట్టు, పాట్ హోల్ ఫ్రీ రోడ్లు, నాబార్డు పనులకు బిల్లుల చెల్లింపులు.

ఇరిగేషన్ మెయిన్ టెనెన్స్ బిల్లులతో పాటు పోలవరం ప్రాజెక్టుకూ కొంత మొత్తం బిల్లుల విడుదల.

పయ్యావుల, ఆర్థిక శాఖ మంత్రి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించాల

# పదవీ విరమణ సందర్భంగా ఆత్మీయ సన్మాన సభ



అనంతపురము, మార్చి30 (అనంత ప్రభ)

జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము నందు పరిపాలన అధికారిణి గా పనిచేస్తున్న శ్రీమతి ఉషా కుమారి గారి పదవీ విరమణ సందర్భంగా, నేడు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము లోని ప్రధాన సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభలో ఉమ్మడి అనంతపురము జల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి వారి జీవితంలో పదవీ విరమణ అనివార్యమని, శ్రీమతి ఉషా కుమారి గారు వారి ఉద్యోగ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, జిల్లా పంచాయితీ రాజ్ శాఖ లో ఎనలేని సేవలు అందించారని, వ్యక్తిగతంగా చాలా సౌమ్యులని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆనందంగా, సుఖ సంతోషాలతో వారి కుటుంబ సభ్యులతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం పదవీ విరమణ గావించిన శ్రీమతి ఉషా కుమారి గారిని శాలువా మరియు పూల మాలలతో సత్కరించి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఇంచార్జ్ సి.ఇ.ఓ శ్రీ రామచంద్రా రెడ్డి గారు, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారిణి శ్రీ వెంకట సుబ్బయ్య గారు, కార్యాలయ పరిపాలనాధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# ఆపద్భాందవ ట్రస్ట్‌కు ఉత్తమ సేవలకుగాను ఉగాది పురస్కారం

## ఉగాది పురస్కారాలను అందజేసిన నిస్వార్ధ, ఆయుర్ సంస్థలు

ఉరవకొండ, మార్చి30 (అనంత ప్రభ)

శ్రీ విశ్వవసు నామ సంవత్సరం ఉగాది సందర్భంగా నిస్వార్ధ సంస్థ మరియు ఆయుర్ సంస్థ ఆధ్వర్యంలో ఉగాది పండుగను పురస్కరించుకొని ప్రధాన రహదారుల గుండా సంప్రదాయ దుస్తుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలుగుతల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి, స్థానిక గవిమఠం సంస్థానం నిర్వహించిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా విశేష సేవలు అందిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న ఆపద్భాందవ ట్రస్ట్ సేవలను గుర్తించి, ఉత్తమ సేవలకుగాను "ఉగాది పురస్కారం" అందజేశారు.

ఈ సందర్భంగా ఆపద్బాంధవ ట్రస్ట్ వ్యవస్థాపకులు మురళి మాట్లాడుతూ ఈ పురస్కారాన్ని ట్రస్ట్ సభ్యులకు అంకితం చేశారు. ట్రస్ట్ సభ్యులు ఈ గౌరవాన్ని తమ బాధ్యతను మరింత పెంచే అంశంగా భావిస్తున్నారని, భవిష్యత్తులో మరింత ఎక్కువ సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

పలువురు ప్రముఖులు హాజరై, ట్రస్ట్ చేసిన సేవలను కొనియాడారు. ప్రజలకు అండగా నిలుస్తూ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆపద్భాందవ



ఉగాది పురస్కారం అందుకుంటున్న
ఆపద్బాంధవుడు ట్రస్ట్ వ్యవస్థాపకులు మురళి

ట్రస్ట్‌కు ఈ పురస్కారం ప్రదానం చేయడం గర్వకారణంగా ఉందని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గవిమఠం చెన్నబసవ రాజేంద్ర స్వామి, రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చిన్న గౌస్, ఆయుర్ సంస్థ వెంకట్ గురూజీ, జైకిసాన్ నాగమల్లి ఓబులేసు తది తరులు పాల్గొన్నారు.

# సింగనమల నియోజకవర్గ ప్రజలందరికి మరియు రంజాన్ శుభాకాంక్షలు

## : సింగనమల గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మసూద్ వల్లి

శింగనమల, మార్చి30 (అనంత ప్రభ)

సింగనమల నియోజకవర్గ ప్రజలకు,యావత్ ప్రజానీకానికి,అధికారులకు,కూటమి ప్రభుత్వ నాయకులకు, సభ్యులకు,కార్యకర్తలకు,వీర మహిళలకు అందరికీ రంజాన్ పండగ సందర్భంగా బాగా జరుపుకోవాలని శు భాకాంక్షలు.అలాగే ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన.సింగనమల గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మసూద్ వలి.ఈ పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం సోదర,సోదరీమణులు అందరి కుటుంబాల్లో శాంతి,సంతోషం,ఐశ్వర్యం కలగాలని అల్లాహ్ దీవెనలు అందరిపై ఉ



ండాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

# కొండమీద శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ మూర్తులు ఊరేగింపు

ఉరవకొండ, మార్చి30 (అనంత ప్రభ)

లత్తవరం గ్రామంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా కోర్రపాటి మల్లికార్జున,బోధపాటి గోవిందప్ప గారి ఆధ్వర్యంలో కోండ లో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఉత్సవ మూర్తులను ఎద్దులు బండి పై ఊరు మొత్తం ఊరేగించారు. ఈ కార్యక్రమంలో చెక్కభజన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దారి పొడవు పిల్లలు, పెద్దలు, చెక్కభజన నృత్యాలు చేస్తూ ఊరు మొత్తం భక్తి పారవశ్యం తో మునిగిపోయింది. ఈ ఉత్సవంలో గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు,



మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎంపీటీసీ నాగభూషణ మృతి వైసిపి పార్టీకి తీరని లోటు ఎంపీపీ

కూడేరు, మార్చి30 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని జయపురం గ్రామానికి చెందిన తగ్గుపర్తి కురుబ సొంటెల నాగభూషణ ,(65) అనారోగ్య పరిస్థితుల కారణంగా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ శనివారం రోజున మృతి చెందారు. ఈయనకు భార్య రామలక్ష్మి, ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. ఎంపీటీసీ నాగభూషణ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి వారి కుటుంబ సభ్యులను చరవాణిలో సంభాషించి ఎంపీటీసీ నాగభూషణం మృతికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి సూచన మేరకు ఎంపీపీ నారాయణరెడ్డి ఆదివారం రోజు ఉదయం 7 గంటలకు జయపురంలోని ఎంపీటీసీ నాగభూషణ మృతికి సంతాపాన్ని వ్యక్తం చేశారు. చోళ సముద్రం పంచాయతీ నందు



ఎంపీటీసీ నాగభూషణ (ప్రజా ప్రతినిధి) గా ఎన్నికైన నాటి నుండి మూడున్నర సంవత్సరాలు సుదీర్ఘంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామపంచాయతీ లోని సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు సేవలను అందిస్తూ అందరికీ ఆదర్శ మైన ఎంపీటీసీ నాగభూషణ ప్రజల మధ్య లేకపోవడం చాలా బాధాకరమని ఈయన లేని లోటు వైసిపి పార్టీకి తీరని లోటుని ఎంపీపీ నారాయణరెడ్డి అన్నారు.